నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం డిసెంబర్ 15, 2024 www.navatelangana.com

దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ- కట్టంగూరు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలోచదివే బాలికలు చలికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన దుప్పట్లను మండల విద్యాధికారి అంబటి అంజయ్య శనివారం పంపిణీచేశారు.. ఉదయం బాలికలకు అందించిన అల్పాహారాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.

విద్యార్థుల మెస్ చార్జీలను విడుదల చేయాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

సంక్షేమ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తర్వాత విద్యార్థుల మెస్ చార్జీలు పది నెలలుగా బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు సంక్షేమ హాస్టలను సందర్శించి అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేశారని , భోజనానికి కూడా సంక్షేమ వసతి గృహ అధికారులు అప్పులు తీసుకువచ్చి పెట్టిన భోజనమేనని పేర్కొన్నారు. విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంక్షేమ హాస్టలను సందర్శించినటువంటి ప్రజాప్రతినిధులు రేపు జరగబోయేటటువంటి అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.

గ్రూప్-2 పరీక్షలకు సర్వం సిద్ధం

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో.52053 అభ్యర్థులు
- 150 కేంద్రాల్లో నేడు రేపు గ్రూప్-2 పరీక్షలు నాలుగు దఫాలుగా పరీక్షలు
- ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు
- పరీక్షల కోసం.. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు : ఆర్టీసీ ఆర్ఎం కే.జాన్ రెడ్డి
- కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 అమలు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష లకు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 150 కేంద్రాల్లో ఆది ,సోమవారం రోజుల్లో ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకునాలుగు దఫాలుగా పరీక్షలు నిర్వహించనున్నారు .ఉమ్మడి నల్లగొండ జిల్లాలో.52053 అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. నల్గొండ జిల్లాలో గ్రూప్-2 పరీక్షలకు 29118 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకుగాను నల్గొండ లో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.. నల్గొండ నుండి 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడ నుండి 7941 మంది మొత్తం 29118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకాను న్నారు . నల్లగొండ జిల్లాలో గ్రూప్ -2 పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకుగాను 3 రీజనల్ కో-ఆర్డినేటర్లను, 99 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, 31 ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 17 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లను, 244 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించారు.

సూర్యాపేట జిల్లాలో49 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ,కోదాడ రీజినల్ పరిదిలో 19, సూర్యాపేట రీజినల్ లో 30 పరీక్ష కేంద్రాలలో మొత్తం 16857 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో 14 కేంద్రాలు ఏర్పాటు చేశారు. , 6078 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కానున్నారు. .

గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా

ఈ నెల 15వ తేదీన మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్షమధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు ఉంటుంది., అలాగే 16వ తేదీన పేపర్-3 ఉదయ10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ -4 మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. .



పరీక్షల కోసం.. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
-ఆర్టీ సీ ఆర్ఎం కే.జాన్ రెడ్డి

గ్రూప్ 2 పరీక్షలు అభ్యర్థుల కోసం పరీక్ష కేంద్రాలు ఉన్న చోటకి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం కే.జాన్ రెడ్డి నవతెలంగాణ తో పేర్కొన్నారు. ప్రతి బస్టాండ్ లో మై హెల్ప్ యు కౌంటర్లు ఏర్పాటు చేయనట్లు పేర్కొన్నారు. పరీక్షలు రాసి అభ్యర్థుల అనుగుణంగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు.

కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు
నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగినంత బందోబస్తు ఏర్పాటు చేసిన ట్లు చేసినట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు . ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తనిఖీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు., అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుండా మహిళ,పురుష అభ్యర్థులకు వేర్వేగా తనిఖీలు నిర్వహించనున్నారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లకు సమావేశం ఏర్పాటు చేసి సూచించారు.. పరీక్ష నిర్వహిస్తున్న 15 ,16 తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ట్రాన్స్కో అధికారులను, తగినన్ని బస్సులు పెంచాలని ఆర్టీసీ అధికారులను, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైనంత మెడికల్ సిబ్బందితోపాటు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల పరిధిలో పరిశుభ్రత ఉండేలా చూసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నియమించబడిన ఆర్సివోలు పరీక్ష కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రూప్- 2 పరీక్షలు నిర్వహిస్తున్న అన్ని ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 15, 16న స్థానిక సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు పరీక్షాకేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షలు నిర్వహించే సమయంలో చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలన్నారు.

పరీక్షకు గంట ముందే గేట్లు బంద్

ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుందని, గేట్‌లు మూసివేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించడం జరగదని అధికారులు పేర్కొన్నారు. అభ్యర్థి చెప్పులు ధరించాలని, బూట్లు ధరించ రాదని సూచించారు. అభ్యర్థుల విలువైన , వస్తువులను భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లాక్ రూమ్, స్టోరేజీ సౌకర్యాన్ని కల్పించదని అధికారుల స్పష్టం చేశారు.

పేదలైన మాకు న్యాయం చేయండి

- మా భూములు లాక్కోవద్దు
- పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి న్యాయం చేయాలి
- సబ్ కలెక్టర్‌కు బాధితులు వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

'పేదలైన మాకు న్యాయం చేయండి....మా భూములు లాక్కోవద్దు....మేము నిరుపేదలం. మేము రూపాయి రూపాయి కూడబెట్టి ఇంటి స్థలం కొనుగోలు చేసాం.. మా భూములు లాక్కొని అన్యాయం చేయొద్దు' అని బాధితులు సబ్ కలెక్టర్ ఎదుట వేడుకున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ ఏరియాలోని సర్వేనెంబర్ 60,61లో ఇంటి ప్లాట్ ను కొనుగోలు చేసిన బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద సంఖ్యలో మహిళలు బాధితులు శనివారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కి వినతి పత్రాన్ని అందజేశారు. మాజీ కౌన్సిలర్ బంటు లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ రమేష్ కాంగ్రెస్ నాయకుడు వెంకన్న ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తాము 5 సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని ప్రభుత్వ భూమి అని ఇటీవల తమరు పత్రిక ప్రకటణ ద్వారా ప్రకటించే వరకు తమకు ఆ భూమి ప్రభుత్వ భూమి అని తెలియదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమి స్థలం మాదాసు లూర్దరాజు అను అతని పేరున పాస్ బుక్ ఉండగా కొనుగోలు చేశామని, భూమి కొనుగోలు చేసిన వారందరం కడు బీదవారమని, ఇతర గ్రామాల నుంచి బతుకు దెరువు కోసం మిర్యాలగూడకు వచ్చి సొంతంగా ఇళ్లను నిర్మించుకుందామని ఉద్దేశంతో సర్వేనెంబర్ 60, 61లో ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేసుకున్నామని తెలిపారు. మాకు సదరు ప్లాట్ల భూమి తప్ప మరెక్కడ సెంటు భూమి లేదని, తమరు ఈ విషయాన్ని విచారించి మేము కొనుగోలు చేసుకున్న సర్వేనెంబర్ లోని స్థలంలో ఇల్లు నిర్మించుకొనుటకు అనుమతించాలని, మా స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లను ఇప్పించాలని సబ్ కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ, మల్లయ్య జానీ పాషా, కే వెంకటేశ్వర్లు, జి నాగరాజు, పి. వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, మోహన్, షకీల్, అహ్మద్, సైదులు, సతీష్, లక్ష్మమ్మ, నాగమణి సైదమ్మ నాగార్జున, నగేష్ పర్వీన్, విజయ, ఫర్హానా, ఫర్హానా, నూరునిసా, అక్బర్, సరిత, నవాజ్, సువర్ణ, రత్నకుమారి, సలీం, ఎల్లమ్మ, పూలమ్మ, శోభ, రాణి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు శుభ పరిణామం

- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నో ఏళ్లగా పెండింగ్లో ఉన్న గురుకులాలు ప్రభుత్వ వసతి గృహాల్లో మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు సుమారు 40 శాతం పైగా పెంచడం శుభపరిణామమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం అవంతిపురం ఎస్టి బాయ్స్ గురుకుల పాఠశాలలో నూతన మెనూ చార్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వసతి గృహాల నిర్వాహకులు మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రతతో కూడి ఉండాలని ఆదేశించారు. ఆహారంలో నాణ్యతకై హాస్టల్లో ఫుడ్ సెక్యూరిటీ కమిటీలను సైతం ఏర్పాటు చేశామన్నారు. హాస్టలలో ఎటువంటి సమస్యలు ఉన్న ప్రిన్సిపల్ తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం



పాఠశాలలోని వంటగది సరుకుల గదులను పరిశీలించారు. అనంతరం మిర్యాలగూడలోని ఎస్టి గర్ల్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత విషయంలో సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో రమేష్, ఇరిగేషన్ ఎఈ నరేష్ , ఎస్ టి బాయ్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ - చండూరు

గ్రామీణ ప్రాంతాలలో లింకు రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండశ్రీశైలం అన్నారు. శనివారం గట్టుపల మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం తెలుసూరి సైదులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతంపేట గ్రామం నుండి చుట్టుపక్క గ్రామాలకు లింకు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లను వెంటనే ఇవ్వాలని కోరారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సభల ద్వారాఎంపిక చేయాలని, ఆ ఇందిరమ్మ కమిటీల్లో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైనపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. రైతాంగానికి రైతు భరోసా కింద మూడు పంటలకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తుందన్నారు. ఇప్పటికైనా రైతాంగానికిరైతు భరోసా నాలుగు పంటల డబ్బులురైతు ఖాతాలో జమ చేయాలని, రుణమాఫీ, రైతాంగానికి సంబంధించినప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేయాలని కోరారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గట్టుప్పల మండల కార్యదర్శికర్నాటి మల్లేశం, రాచమల్ల వెంకట్ రెడ్డి,సైదులు, డి. శ్రీశైలం,ఐత రాజువెంకన్న,చంద్రయ్య,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నందికొండ అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి
- రూ.44 కోట్లతో అమృత్2.0 శంకుస్థాపన

నవ తెలంగాణ -నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ ను అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీలోని ఒకటవ వార్డులో 44 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టినఅమృత్2.0 పథకం కింద నీటి ట్యాంకుల నిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాగార్జునసాగర్ లో తాగునీటి అవసరాలకు ప్రజలు ఇబ్బందులు లోనయ్యేవారని, తరచూ నీటి మోటర్లు మరమ్మతులకు గురి అవుతుండడంతో తాగునీటి ఇబ్బందులు అధికంగా ఉండేవన్నారు. అమృత్2.0 పథకం కింద చేపడుతున్న నీటి ట్యాంకుల నిర్మాణం, పైపులైన్లు ద్వారా ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. వీటితోపాటు నాగార్జునసాగర్ లో రోడ్లకు కావాల్సిన నిధులు కూడా మంజూరయ్యాయని తెలిపారు. స్థానిక విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు గాను అవసరమైతే తమ సొంత నిధులతో ఏర్పాటు చేయిస్తామని, ఇందిరమ్మ ఇళ్ల సర్వే గురించి మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్నామని త్వరలోనే నందికొండ మున్సిపాలిటీ పరిధిలో కూడా చేపట్టుదామని అన్నారు. పైలాన్ కాలనీలోని పైలాన్ పిల్లర్ నుండి బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,, మున్సిపల్ కమిషనర్ శ్రీను వాస్ ,కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, భగవాన్ నాయక్ ,కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, మం గతా నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూజలు

నవ తెలంగాణ -క్లాక్ టవర్

నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శనివారం స్థానిక రామగిరి లోఅయ్యప్ప దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట బీసీ సంక్షేమ శాఖ అధికారిణి అనసూయను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

బీసీ సంక్షేమ శాఖ సూర్యాపేట జిల్లా అధికారి అనసూయ పై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బీసీ బాలికల వసతి గృహంలో పారామెడికల్ మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి సంధ్య ను హాస్టల్ నీ సందర్శించడానికి వచ్చినటువంటి అధికారి నీకు క్రమశిక్షణ లేదు నాకు నమస్కారం పెట్టవ నేను ఒక జిల్లా అధికారిని అంటూ విద్యార్థిని జుట్టు పట్టుకొని ముఖంపై విచక్షణా రహితంగా విద్యార్థులపై దాడి చేసిందని దీంతో అందరు విద్యార్థుల భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థి వైద్యం కోసం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలి వెళ్ళిందని అన్నారు. జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి అధికారిపై విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.

మెనూ కచ్చితంగా పాటించాలి : సీడీపీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం సూచించిన మేరకు ప్రభుత్వ హాస్టల్ లో మెనూ ను కచ్చితంగా పాటించాలని సీడీపీఓ మమత ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు మెనూ చార్జీల పెంచి శనివారం నూతన మెనూ ఛార్జ్ను అమలు చేసే భాగంగా పట్టణంలోని సీతారాంపురంలో బాలుర హాస్టల్లో సందర్శించారు. హాస్టల్లో వంటగది, నిత్యవసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం, భోజనం చేశారు. అంతకుముందు తల్లిదండ్రులతో సమావేశం జరిపి పలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్లో పరిశుభ్రత కచ్చితంగా పాటించాలన్నారు. పెంచిన మెనూ చార్జీలను అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. సరుకుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్పి డీఈ వెంకటరమణ, ఏ బి సి డబ్ల్యూఓ, హాస్టల్ వార్డెన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -క్లాక్‌టవర్



సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీని వెంటనే నిలబెట్టుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె ఐదవ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది ఉద్యోగులు ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ ,కార్మికులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాత పరీక్ష ద్వారా కలెక్టర్ చైర్మెన్‌గా ఉన్న కమిటీ చే ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వివిధ స్థాయిలలో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. 18 ఏండ్ల నుండి సర్వ శిక్ష ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు.. వీరిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబానికి చెందినవారని తెలిపారు.వారికి పే స్కేల్ వర్తింపచేయాలని, ప్రతి ఉద్యోగి కి జీవిత బీమా 10 లక్షలు ,ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణం ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కారానికి చొర చూపాలని లేనియెడల సమ్మె మరింత ఉధృతం చేస్తామని



హెచ్చరించారు. ఆదేవిధంగా నకిరేకల్ ఎంఈఓ మేకా నాగయ్య సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మెలుగురి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, సీఐటీయూ జిల్లా నాయకులు పి.సత్యనారాయణ వివిధ కేటగిరి ల ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- కొండమల్లేపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని చెన్నారం గేటు సమీపాన ఉన్న ఎస్టీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల పిల్లలు అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ గురుకుల పాఠశాలల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెంచామని 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తమ పాఠశాలకు నీటి వసతి ఇబ్బందిగా ఉందని చెప్పడంతో వెంటనే ఎమ్మెల్యే సభా వేదిక పైనుండే ఫోన్ ద్వారా బోర్ బండిని రప్పించి బోర్ బావిని ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, ఎం ఎ సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, మండల స్పెషల్ అధికారి విజయేందర్ రెడ్డి, పెద్ది శెట్టి సుధాకర్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జగన్ నాయక్, లాలునాయక్, రాములు నాయక్, భీమ్ సింగ్ నాయక్, రాము నాయక్, రాజు నాయక్ , ఇస్లావత్ శంకర్ నాయక్, గంధం సురేష్, కొడిదల వెంకటయ్య, మంగ్య నాయక్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



- డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పార్లకాలల్లో, వసతిగృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్స్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తున్నదని డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ అన్నారు.నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ను మిర్యాలగ్రూడ్లల్తోని బీసీ బ్లాలురు గురుకులపాఠశాలలో అయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెక్షి బడుగు, బలహినవర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు మెస్ చార్జీలు 40శాతం అందించి అండగా నిలబడ్డామని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, ఎస్ ఐ సుధీర్ కుమార్, కాంగ్రెస్ జిల్లా స్టార్ క్యాంపియన్ పోలగాని వెంకటేష్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఏటా 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి మోసం
- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

నవతెలంగాణ-హాలియా

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి మాట తప్పిందని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు. హాలియాలో జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది కానీ ఇప్పటివరకు పదివేల లోపు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. గత నోటిఫికేషన్ భర్తీ చేసిందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించింది కానీ దాని ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగడం లేదన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన ఉత్సవాలను జరపడం ఆపి ఉద్యోగాలను భర్తీ చేయడం పై దృష్టి పెట్టాలన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు మూరుగుండ్ల ప్రశాంత్ , ప్రణవునాద్, సుదర్శన్ ,హరీష్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

- పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.10వేల వేతనం అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలో కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గెలిపిస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించి, రూ.10వేల వేతనం అమలు చేస్తామని తమ మేనిఫెస్టోలో కూడా పొందుపరిచి నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమని ఈ అసెంబ్లీ సమావేశాలలో జీవో విడుదల చేసి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి సకాలంలో బిల్లులు రాక కార్మికులు అప్పుల పాలవుతూ అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికులకు పెండింగ్ వేతనాలు బిల్లులు విడుదల చేసి కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16, 17 తేదీలలో జరిగే కలెక్టరేట్ ధర్నాకు జిల్లాలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శిగా కళ్యాణ్



నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ మండల కార్యదర్శిగా బయ్యు కళ్యాణ్, అధ్యక్షులుగా సురేష్‌లనుతో పాటు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆడ్ హక్ కమిటీ కన్వీనర్లు జి కర్తయ్య భూలోకరావు తెలిపారు శనివారం మండల కేంద్రంలో జరిగిన ఎన్నికలలో మండల ఉపాధ్యక్షునిగా బయ్యు రవీందర్, శ్రీకాంత్, కన్వీనర్గా తొట్ల వెంకన్నను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పరిశీలకులు మధు , మాహుబ్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్.రావు పరీక్షలో జయ ప్రభంజనం



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు డా ఏఎస్.రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ మొదటి లెవల్‌లో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 7 ర్యాంకులు సాధించారని ఆ పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. శనివారం పట్టణంలోని జయ పాఠశాల ఆవరణలో అర్హత సాధించిన విద్యార్థుల ను అభినందించి మాట్లాడారు. 9వ తరగతి నుండి కె.మనస్విని, షేక్ అబ్దుల్ ముసవీర్, జి.లలితాదిత్య, ఎస్ సాకేత్, పి.వికాస్,10వ తరగతి నుండి సిహెచ్ అక్షయ్, ఎస్కె ఇఫ్రా తస్నీమ్ సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి , ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొన్నారు.

గురుకులాల్లో పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- సూర్యాపేట గురుకుల పాఠశాలను దత్తత తీసుకుంటాను
- విద్యార్థుల ఎడ్యుకేషన్ టూర్స్ కు టూరిజం కార్పొరేషన్ తరపున సహకారం అందిస్తా
- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

నిరుపేద విద్యార్థులు చదువుకునే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో డైట్ చార్జీల పెంపు నూతన మెనూ అమలు ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలను పెంచిందని, 8 సంవత్సరాల తర్వాత 40శాతం డైట్ చార్జీలను అదేవిధంగా పదహారేళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలను 200శాతం ప్రభుత్వం పెంచిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ హాస్టల్లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ హాస్టల్ అన్ని ప్రత్యేక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు డైట్ కాస్మోటిక్స్ ఛార్జీలను పెంచాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు మంచి చదువు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలానికి ఇంటిగ్రేట్ స్కూలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. 1వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుకునే విధంగా శ్రీకారం చుట్టారని తెలిపారు. బాలుర గురుకుల పాఠశాలలో బెంచీలు, బాత్రూములు కట్టించే బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే అదనపు తరగతి గదులు లేక నెలకొన్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సూర్యాపేట లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో పలు సమస్యలను సిబ్బంది తన దృష్టికి తీసుకువచ్చారని ఈ విద్యాలయాన్ని తాను దత్తత తీసుకొని ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి, ప్రిన్సిపాల్ విద్యాసాగర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణంలో మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలో పెరిగిన మెస్, కాస్మోటిక్‌చార్జీల పెంపు కార్యక్రమంలో పాల్గొని మెనూను ఆమె ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని విమర్శించారు. 6ఏండ్ల తర్వాత మెస్, కాస్మోటిక్‌చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 193 పేజీల పుస్తకాన్ని విడుదల చేశారన్నారు. గురుకుల పాఠశాలలో ఎలా వంటలు వండాలో ఏ విధంగా క్లీన్ చేయాలో కూరగాయలు, రైస్ స్టోర్ చేయటం.. గురించి పుస్తకంలో సవివరంగా ఉన్నాయని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేను గురుకుల పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, నాయకులు పాల్గొన్నారు.

కాస్మోటిక్ చార్జీలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మునగాల

పెంచిన కాస్మోటిక్‌చార్జీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వలిగొండ ఆంజ నేయులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో పెంచిన కాస్మోటిక్ చార్జీల ఫ్లేక్సీని ఆవిష్కరించి వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అవసరాల దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లలో డైట్‌చార్జీలు పెంచిందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి హాస్టల్‌లోని పరిసరాలను వంటగదులను స్టోర్ రూమ్‌లను బాత్రూమ్ లను పరిశీలించారు. వంటలకు ఉపయోగిస్తున్న వస్తువులను పరిశీలించి హాస్టల్లో ఫుడ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రతిరోజు భోజనానికి ముందు హాస్టల్‌కు సంబంధించిన వార్డెన్ గాని, లేదా సంబంధిత అధికారి గాని ముందుగా భోజనం చేసిన తరు వాతనే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. మ ధ్యాహ్నం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ జ్యోతి, డాక్టర్ పూజా మాధురి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఆర్ ఐ నారపరాజు రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

30న బహిరంగ సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మఠంపల్లి

సీపీఐ ఏర్పడి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పార్టీ మండల సమావేశం చాంద్ పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.భవిష్యత్తులో దేశంలో కార్మిక, కర్షక ప్రజాతంత్ర, సమ సమాజ స్థాపన కోసం నాటినుండి నేటి వరకు పోరాడుతున్న ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, మండల కార్యదర్శి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

డైట్ మెనూ ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా ఫంక్షన్ సంబరాలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో హాసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందువల్లనే పెరిగిన ధరలకు అనుగుణంగా రెసిడెన్షియల్ స్కూళ్లకు 40 శాతం డైట్ చార్జీలను, 200 కాస్మోటిక్ చార్జీలను పెంచిందన్నారు. మండల విద్యాధికారి ధారాసింగ్ మాట్లాడుతూ ప్రతిరోజు వంట చేసిన తర్వాత ఉపా ధ్యాయులు ఆ వంటని రుచి చేసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జెల్లా వెంకటేశ్వర్లు, ఏటీపీ బిల్ కుష్ జహని, డిడబ్ల్యు అనిత, ఉపాధ్యాయులు బిక్షపతి, చక్రపాణి, అలీ, కవిత, ప్రసన్న, హెల్త్ సూపర్వైజర్ కవిత, సంధ్య విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొ న్నారు. కార్యక్రమం అనం తరం వి ద్యార్థులతో కలిసి ప్రత్యేక అధికారి, ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులు భోజనం చేశారు.

అర్వపల్లి : విద్యార్థుల పౌష్టికాహారంతో విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఎం పీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ ప్రభుత్వం పెంచిన మెనూ కాస్మోటిక్ చార్జీల హాస్టల్లో వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఎస్సీ హాస్టల్లో ఈ నూతన మెనూ హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రామానుజచార్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో పంజాల సందీప్ గౌడ్ మనీషాల వివాహనికి హాజరై నూతన వధూవరులను మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లానాయకులు సుంకరి జనార్దన్ యూత్ కాంగ్రెస్ బృందం బాకీ సజన్ కుమార్, పేరాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆదర్శప్రాయుడు



ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు...

- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా తీగల గిరిధర్‌రెడ్డి ఎన్నిక పట్ల హర్షం



నవతెలంగాణ-నూతనకల్

అభివృద్ధికి ఆదర్శప్రాయుడిగా, ప్రజాసేవయే జీవిత లక్ష్యంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. గిరిధర్‌రెడ్డి గ్రామ సర్పంచిగా చేసిన సేవలు, నిజాయితీ, నిస్వార్థానికి, నిజమైన గుర్తింపు లభించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సూచనతో ప్రస్తుత తుంగతుర్తి శాసనసభ సభ్యులు సామెల్ కి గిరిధర్ రెడ్డి తండ్రి తెలంగాణ ఉద్యమకారుడు, తీగల మల్లారెడ్డి తో 22 సంవత్సరాల పోరాట అనుబంధం కలిగిన మండల కేంద్రానికి చెందిన తీగల గిరిధర్‌రెడ్డికి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని ఇచ్చారు.అతను విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి ఉన్నత విద్య ఎంబీఏ అభ్యసించి హైదరాబాదు నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్తగా గుర్తింపు పొందాడు. ఆ రంగంలో సంతృప్తి పొందక ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేయాలని ఉద్దేశంతో ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించాలని లక్ష్యంతో గత సర్పంచ్ ఎన్నికల ముందు రాజకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొని హైదరాబాదులో తన వ్యాపారాలను మూసివేసి స్థానికంగా ఉండి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచిగా తన సతీమణి తీగల కరుణశ్రీ ని బరిలో నిలబెట్టి సుమారు 850 పైగా ఓట్లు మెజార్టీతో అప్పటి అధికార పార్టీ టీఆర్ఎస్ అభ్యర్థి పై విజయం సాధించారు. ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగారు. గ్రామ అభివృద్ధి, సర్పంచిగా తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి తన గ్రామ సర్పంచి పరిపాలన కాలంలో సుమారు మూడు కోట్ల నిధులతో గ్రామపంచాయతీలో ప్రతి వీధిని సీసీ రోడ్ల, మురికి కాల్వల నిర్మాణం చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ అవార్డును సైతం అందుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని 50 లక్షల వ్యయంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ఎంపీ వెంకట్ రెడ్డి శాఖరంతో 45 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించారు. సొంత నిధులతో గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి, గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వా నిధులతోపాటు వ్యక్తిగత ఆర్థిక సహాయంతో అభివృద్ధిలో ముందు వరసలో జిల్లాలో గ్రామాన్ని ఉంచారు , గ్రామ ప్రజల సహకారంతోపాటు తన సొంత నిధులతో 40 లక్షల వ్యయంతో ముత్యాలమ్మ గుడి నిర్మాణం చేసి ఘనంగా పండుగను నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 లక్షల వ్యయంతో సైన్స్ ప్రయోగశాల నిర్మాణం చేపట్టి కంప్యూటర్ల ల్యాబ్ వసతిని కలిపించారు. పాఠశాలలకు సంబంధించిన సరస్వతి విగ్రహాలను సైతం పెట్టించి విద్యార్థి ఉపాధ్యాయుల మనలను పొందాడు గ్రామపంచాయతీ ఆవరణంలో తన సొంత నిధులచే మహిళల కోసం మోడల్ టాయిలెట్ నిర్మాణాన్ని చేపట్టారు. గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన సీసీరోడ్లు, ప్రభుత్వానితులు కాక మిగిలిన వీధులలో సుమారు 10 లక్షల వ్యయంతో సొంతంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. కరోనా సమయంలో గ్రామ ప్రజలకు 10 లక్షల వ్యయంతో నిత్యావసర సరుకులను గత ఎంపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణం కోసం తన వంతు సహాయంగా 2.5 లక్షలు విరాళాలను అందజేశారు . గ్రామ పేద ప్రజలు అవసరం నిమిత్తం వచ్చిన అన్ని రంగాల ఆదుకుంటూ దినదిన అభివృద్ధిగా ప్రజాసేవ చేస్తూ రాజకీయంగా అంచలంచలుగా ఎదుగుతున్నాడు. కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి తండ్రి తీగల మల్లారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడినప్పటి నుండి ప్రస్తుత శాసనసభ సభ్యులు మందుల సామెల్‌తొ కలిసి అనేక ఉద్యమాలు చేస్తూ మండల అధ్యక్షునిగా దశాబ్దాల కాలం పాటు పనిచేసే పార్టీ కోసం నిరంతరం కృషి చేసినప్పటికీ అందులో గుర్తింపు లలభించక గత సర్పంచ్ ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ సర్పంచిగా విజయం సాధించారు. నాటి నుండి నేటి శాసనసభ ఎన్నికల వరకు ప్రతి ఎన్నికలలో నిరంతరంగా పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేశారు. ఎమ్మెల్యే సామెల్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో ఉన్న అనుబంధం పార్టీలో నిశ్శబ్దంగా ఎటువంటి అంగులు ఆర్భాటాలు లేకుండా జిల్లా కమిటీ మండల కమిటీ సూచనల మేరకు పార్టీ కోసం పని చేశారు. ఇంతటి రాజకీయ నిస్వార్థాన్ని గుర్తించిన ప్రస్తుత ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి దక్కడం పట్ల కాంగ్రెస్ నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నార





డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ టాలెంట్ టెస్ట్ లో

సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల ఒకటో తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డాక్టర్ ఏ ఎస్ రావు అవార్డు కౌన్సిల్ టాలెంట్ టెస్ట్ ఫస్ట్ లెవెల్లో స్థానిక సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటి 2 లెవల్ కు అర్హత సాధించారు. పదో తరగతి నుంచి జి శ్రీజ రాష్ట్రస్థాయి 8వ ర్యాంకు సాధించగా ఎస్ సాయి సృజన 9 వ ర్యాంకు,ఎస్ సాయి గోకుల్ 10వ ర్యాంకు, వై ప్రజ్ఞ 13 ర్యాంకు, పి సాయికుమార్ 15వ ర్యాంకు, డి నందకిషోర్ 16 ర్యాంకు, బి ప్రణవి 18వ ర్యాంకు, జి నితీషావర్ధిని,18వ ర్యాంకులు సాధించారు. 9వ తరగతి నుండి ఎస్ సాన్వి రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు, ఏ విద్యాచరణ్ 7వ ర్యాంకు, ఆర్ వెంకట సాయి ప్రణవ్ 8వ ర్యాంకు, కే దేహితారెడ్డి 12వ ర్యాంకు, జి దినేష్ కుమార్ 13వ ర్యాంకు, ఆర్ శివాత్మిక 14వ ర్యాంకు, ఎం ఆశ్రీత్ రెడ్డి 18వ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసలైన ఫౌండేషన్ విద్యకు ఈ ర్యాంకులు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జేవిఎస్ బజార్‌లో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా శుక్రవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ ఆరాధనలో క్రీస్తు నిజమైన వెలుగుగా ఈలోకానికి వచ్చాడని నిజమైన స్నేహితుడుగా ఉన్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేటజిల్లా గ్రంథాలయ వంగవీటి రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కో ఆప్షన్ సభ్యులు వంటెపాక జానకి యేసయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సైదానాయక్, హెడ్ కానిస్టేబుల్ జాన్ విజయానంద్, తబిత రాణి, మోహన్, సీత ,ప్రేమిల తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-మోతే

ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారీ కిందపడడంతో గీతకార్మికునికి తీవ్రగాయాలైన ఘటన శనివారం మండలంలోని సిరికొండ గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సిరికొండ గ్రామానికి చెందిన గుణగంటి నరసయ్య రోజుమాదిరిగా కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా జారీ కిందపడ్డాడు. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు. ఆయన్ను కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పరామర్శించారు. వెంటనే బాధితునికి ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బోడపట్ల జయమ్మ .మండల ప్రధాన కార్యదర్శి బట్టి పెల్లి నాగ. మల్లయ్య .బోడ పట్ల వీరభద్రం. బోడపట్ల చిన్ని .గుణగంటి కృపాకర్ ఉన్నారు.



నెమలిపురిలో యూనిఫామ్ డైట్

నవతెలంగాణ-మునగాల

తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడె న్షియల్ స్కూల్, కాలేజ్ (బాయ్స్) నెమలిపురిలో శనివారం యూనిఫామ్ డైట్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్పెష ల్ ఆఫీసర్ దారా శ్రీనివాస్,హెల్త్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దారా శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జాన్సీరాణి, సీనియర్ వైస్‌ప్రిన్సిపాల్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్, పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ మా ధవరావు, టీచర్స్ లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లికార్జు కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ సమీపంలోని శ్రీ మల్లికార్జున కాటన్ మిల్లులో శనివారం విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుంది.మిల్లు యజమాని ఇల్లెందుల మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం.. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుంది.ప్రమాద గురించి తన అగ్నిమాపద మాపక సిబ్బందికి సమాచారం అందించడంతో కావున ఆలేరు యాదగిరిగుట్ట భువనగిరి అగ్నిమాపక సర్వీసులు వచ్చి మంటలు ఆర్పి ప్రమాద పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, మార్కెట్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రమాద సంఘటనా తెలుసుకొని వచ్చి పరిస్థితిని సమీక్షించారు. నష్టం ఎంత జరిగింది అంచనా వేస్తున్నారు.

బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్‌ప్లాన్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాఫూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్ ప్రోగ్రాంను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీఎస్ఎన్‌వీ. ప్రసాద్, ఎస్ఓఈ కన్వీనర్, ప్రిన్సిపాల్ వీరమల్ల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలోని కాస్మోటిక్‌చార్జీలను 17 సంవత్సరాల తర్వాత పెంచిందన్నారు. కొత్త డైట్ మెనూ ఆవిష్కరించారు.విద్యార్థులతోనూ విద్యార్థుల తల్లిదండ్రులతోనూ భోజనం చేసి వంటశాల బియ్యం ప్రొవిజన్స్‌ను తనిఖీ చేశారు. పిల్లలు తల్లిదండ్రుల కలిపి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, సెర్ప్ జిల్లా అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

నేటి నుండి సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలు

- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆహ్వాన సంఘం
- చౌటుప్పల్‌లో నేడు బహిరంగసభ
- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక
- ఎరుపుమయంగా మారిన చౌటుప్పల్

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 15,16,17వ తేదీల్లో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభలకు పోరాటాల పురిటిగడ్డ చౌటుప్పల్ పట్టణకేంద్రం ముస్తాబైంది. ఈ మహాసభల విజయవంతం కోసం నెల రోజులుగా పది కమిటీలు ఆహ్వానసంఘంగా ఏర్పడి మహాసభల విజయవంతం కోసం ఏర్పాట్లు పూర్తిచేసింది. మహాసభల ప్రచారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా ప్రధాన కూడళ్లు, ప్రధానవీధుల్లో వాల్‌రైటింగ్‌తోపాటు సీపీఐ(ఎం) జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరణ చేశారు.దీంతో చౌటుప్పల్ పట్టణకేంద్రం ఎరుపుమయంగా మారింది. ఈ మహాసభలకు 350 మంది ఎంపిక చేసిన ప్రతినిధులతో పాటు సీనియర్ సిటిజన్స్ ఈ మహాసభల్లో పాల్గొంటారు. మహాసభల ప్రచారం కోసం వాహనాలతో మైక్ ప్రచారం విస్తృతంగా చేపట్టారు. మహాసభల నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఇంటింటికి సీపీఐ(ఎం) పేరుతో ప్రజల వద్దకు వెళ్లి మాస్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టగా ప్రజల నుండి అపూర్వ ఆదరణ వచ్చింది.

నేడు మూడుగంటలకు బహిరంగసభ

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వేలాది మందితో బహిరంగసభ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు వలిగొండ రోడ్డులోని కల్లెం



పెంటారెడ్డి వెంచర్ నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభం కానుంది. ఈ ప్రదర్శనకు ముందు 500 మంది యువకులతో రెడ్‌షెడ్ వాలంటీర్ల కవాతు జరుగనుంది.ఈ కవాతు విజయవంతం కోసం వివిధ మండలాల్లోని యువకులకు శిక్షణ ఇచ్చారు. అదే విధంగా డప్పు కళాకారులతో పాటు విచిత్ర వేషధారణలు ఉండనున్నాయి.ర్యాలీ అనంతరం వేలాది మందితో పట్టణకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణానికి చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభం కానుంది. ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారు.6,17 తేదీలలో విధాన పరచర్చలు 16, 17వతేదీల్లో రోడ్డ అంజయ్య నగర్ లో సీపీఐ(ఎం) ఎంపిక కాబడ్డ 350 మంది ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా హాజరుకానున్నారు. జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపై ప్రతినిధులు చర్చలు జరిపి తీర్మానాలు చేయనున్నారు.రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాల కార్యాచరణ రూపొందిస్తారు. అనంతరం జిల్లా కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులను జిల్లా కమిటీ సభ్యులను నూతనంగా ఎన్నుకుంటారు.



మహాసభలకు ఏర్పాట్లు పూర్తి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్



ఈ నెల 15,16,17వ తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభల ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాసభల సందర్భంగా నేడు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే బహిరంగసభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలి. మహాసభల సందర్భంగా 16,17వ తేదీల్లో పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్‌లో రెండు రోజులపాటు హాజరయ్యే ప్రతినిధులకు లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 15, 16, 17వ తేదీలలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, జూకంటిపౌల్ కోరారు. మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో శనివారం ప్రతి ఇంటిపై జెండావిష్కరణ చేయాలని పార్టీ పిలుపుమేరకు, తన ఇంటి రేకులపై సీపీఐ(ఎం) ఎర్ర జెండాను ఆవిష్కరించారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

భువనగిరి: ఈనెల 15,16,17వ తేదీలలో చౌటుప్పల్ మండలకేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను పురస్కరించుకొని జిల్లాలోని ఆ పార్టీ నాయకులు. సభ్యులు, ప్రజాసంఘాల సభ్యులు పెద్దఎత్తున తమ ఇండ్లపై సుత్తయ్య కొడవలి నక్షత్రం గుర్తు ఉన్న ఎర్రజెండాను ఎగరవేసి సెల్యూట్ చేశారు.జిల్లాలోని మండలాలలో గ్రామాలలో ఉన్న పార్టీ కార్యాలయాలపై కార్యదర్శులు ఎర్రజెండా పతాకాన్ని ఎగరవేసి నినాదాలు చేశారు.జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

సంస్థాన్‌నారాయణపురం: చౌటుప్పల్‌లో నేడు నిర్వహించనున్న సీపీఐ(ఎం) బహిరంగ సభకు భారీగా కార్యకర్తలు తరలిరావాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి కోరారు.మండలంలోని లింగంవారి గూడెం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో నర్సిరెడ్డి మాట్లాడారు.గత మహాసభ కాలం నుండి అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేసిందన్నారు. విజయాలు సాధించిందన్నారు. అనేక ప్రజా సమస్యలను మొద్దు నిద్రలో ఉన్న పాలక వర్గందృష్టికి పోయామన్నారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలపై బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద చర్యలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేశామన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బద్దుల వెంకటేశం,లింగవారిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి బత్తుల శంకర్,అల్లం దేవి చెరువు గ్రామ ఒకటో కార్యదర్శి గంగదేవి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు సీపీఐ(ఎం) యాదాద్రిభువనగిరి జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్‌లో నేటి నుంచి డిసెంబర్ 17 వరకు జరుగుతాయని డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సభకు భారీఎత్తున నిరుద్యోగులు, రైతులు, మహిళలంతా హాజరై ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

రామన్నపేట: ఈనెల 15న చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు భావండ్లపల్లి బాలరాజు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని రామన్నపేట పట్టణ కేంద్రంలోని చిట్యాల-భువనగిరి రోడ్డు వెంట ఉన్న గోడలపై రాతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు మెట్టు శ్రవణ్, దుబ్బాక మాజీ ఉపసర్పంచ్ గుండాల బిక్షం, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-రామన్నపేట



భువనగిరి జిల్లాకేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలోని విద్యాజ్యోతి ఉన్నతపాఠశాలలో ఈ నెల 12, 13వతేదీలలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో పాఠశాల విద్యార్థి వి.శరన్‌తేజ్ (7వ) ఫుడ్ అండ్ హెల్త్ జూనియర్ విభాగంలో జిల్లాస్థాయిలో ప్రథమబహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్.శ్రీకారుణ్య (7వ) మ్యాథమేటికెల్ మోడలింగ్‌లో జూనియర్ విభాగంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, డీఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. వి.ప్రణతి (9వ) నేచురల్ ఫామింగ్ సీనియర్ విభాగంలో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి, రింషా సదఫ్ (9వ) మిల్లెట్ ఫర్ సస్టైనబుల్ ఫీచర్ సెమినార్ విభాగంలో జిల్లా స్థాయి తృతీయ బహుమతి సాధించినట్లు వారు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, విద్యార్థులను ప్రోత్సహించి జిల్లా స్థాయికి సన్నద్ధులు చేసిన గైడ్ టీచర్స్ మురళి, రషీద్, లావణ్య, మహాలక్ష్మి, నరేష్, ప్రవీణ్ తదితరులను అభినందించారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి

నవతెలంగాణ-భువనగిరి

మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు, భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా శనివారం యాదాద్రి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రభుత్వాస్పత్రిలో పండ్లు, బ్రెడ్ పాకెట్ రోగులకు,ప్రసవ మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శీలం క్రాంతిరెడ్డి, రత్నపురం శ్రీను,పాశం శంకర్‌రెడ్డి, కస్తూరి పాండు, సేవర్తిమధు,బరిగె శంకర్, దండ బోయినవీన్, కాసాని వినోద్‌కుమార్, దర్గయి గణేష్, తోటకూరిధశరథ, అర్జున్‌రెడ్డి,రొయ్యల పవన్,మందడి రాజు, సర్దార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి 52 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, చిలుగూరిసత్తిరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, నానచర్ల రమేష్, మస్కు నరసింహ,బొల్లు శ్రీనివాస్, బత్తిని రవీందర్, కంకల శ్రీనివాస్, కొండూరి సుదర్శన్, కొండూరి పాండు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రెసిడెంట్‌గా రేవ ఎస్ జూడ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ది ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ఎన్నికలు హైదరాబాదులోని ఉప్పల్లో స్థానిక బేతేలు చర్చిలో ఎలక్షన్ ఆఫీసర్ రిటైర్డ్ ఇంజనీర్ కెమ్మి ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ఎన్నికలలో మూడవసారి రేవ ఎస్ జూడ (భువనగిరి ఇండియా మిషన్ స్కూల్ కరస్పాండెంట్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్గా ఎన్నికైన రేవ ఎస్‌జూడ మాట్లాడుతూ ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మిషన్ ఫీల్డ్ కు సంబంధించిన సేవకు భాగమై మిషన్ ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తానని, మిషన్ అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకుంటానని కోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి సాయి శక్తులు కృషి చేస్తానని ఉన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయనకు కమిటీ సభ్యులందరూ అభినందనలు తెలిపారు.ఆయనతో పాటుగా కార్యదర్శిగా రేవా ఎండి సామేల్, ట్రెజరరీగా రేవా హెబ్ ఏసయ్య, బోర్డు డైరెక్టర్లుగా రేపకే ఆంద్రియ, కే ఏలియా, రేవ ఇ డేవిడ్, రేవా రాకేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా రేవ సి డేవిడ్, రేవ ఇ జాకబులు మిషన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.

మాజీ ఎంపీపీ కుమారుడి వివాహవేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్‌రెడ్డి కుమారుడు అభినవ రెడ్డి సుప్రియల వివాహం శనివారం మన్స రాబాద్ కేబీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన వివాహనికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి- లక్ష్మి దంపతులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్ మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి బ్లాక్ మండల టౌన్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహగౌడ్,మాజీ ప్రజాప్రతినిధులు బొంగు జంగయ్యగౌడ్,ఉప్పు భద్రయ్య, తడక మోహన్, చెన్నబోయిన వెంకటేష్, నాయకులు చింతల వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు బాతరాజు సత్యం తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి రద్దు


నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఈ నెల 15,16వ తేదీలలో టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో తేది.16.12.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావొద్దని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులు తమ తమ పాత్రను పోషించారు ప్రిన్సి పాల్‌గా కే.మనోజ్, నితీష్,వైస్ ప్రిన్సిపాల్‌గా శ్రీ బొత్స, కే మహాలక్ష్మి కలెక్టర్‌గా అక్షర అక్షిత రెడ్డి, డిప్యూటి కలెక్టర్‌గా అక్షిత్‌రెడ్డి, ఎంఈఓ అలేఖ్య పాత్రను పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అందించిన ముస్లిం సోదరులు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన మహ్మద్ అలీ, జానీ సోదరులు శనివారం అయ్యప్ప స్వామి మాలాధారులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ ఆంజనేయస్వామి దేవాలయంలో అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, గురుస్వామి ఏ రామలింగం, నాయకులు కారుపోతుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, లెంకల వేణు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శిల్పను వేధించలేదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్‌గా డాక్టర్ కే రాజగోపాల్ రెండు నెలల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. చౌటుప్పల్ ఆస్పత్రిలో గైనకాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నా డాక్టర్ శిల్ప నాపై శుక్రవారం వేధిస్తున్నాడనే ప్రకటన వివిధ పత్రికలో వచ్చిన సంగతి మీకు తెలిసిందే. డాక్టర్ శిల్ప విధులకు సక్రమంగా రాకుండా లీవ్ పెట్టడం,వీక్ ఆఫ్ తీసుకోవడం వలన ఇతర డాక్టర్లపై పని ఒత్తడి భారం పడుతుండడంతో డాక్టర్ శిల్పాతో ఫోన్‌లో మాట్లాడా..వేధింపులకు,అసభ్యంగా ప్రవర్తించడం చేయలేదని శనివారం తెలిపారు.డాక్టర్ శిల్ప తరపున ఫోన్ కాల్ చేసి నేను శిల్ప బ్రదర్‌ను జడ్జిని మాట్లాడుతున్నాను.. శిల్పకు ఎటువంటి పని చెప్పొద్దు ..లేదంటే మీరు ఇబ్బంది పడతారని ఫోన్‌లో తనను బెదిరించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేశాననితెలిపారు. నాకు వచ్చిన బెదిరింపు కాల్స్ నా వద్ద ఉన్నాయని తెలిపారు.నాపై నమోదైన పోలీస్ కేసు ఎంక్వయిరీకి డిపార్మెంట్ వారికి పూర్తిగా సహకరిస్తానని తెలిపారు.

తిమ్మాపురం గ్రామ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు సింగిల్‌విండో మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి హైదరా బాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురువుతున్న బీఎన్ తిమ్మపురం గ్రామ సమస్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎడ్ల సత్తిరెడ్డి ఎమ్మెల్యేతో మాట్లాడుతూ మాకు హుస్నాబాద్ వద్ద కేటాయించిన ప్లాట్లలో ఇండ్లు కట్టుకోవడానికి నిర్వాసితులందరికి ముఖ్యమంత్రితో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరారు.గ్రామంలో పురాతన ఇండ్లు కూలిపోయే దశలో ఉన్నాయని, ఇండ్ల నష్టపరిహారం త్వరగా చెల్లిస్తే అందరూ ఇండ్లు కట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పునరావాసంలో రోడ్లు,మంచినీటి సమస్య, డ్రయినేజీ, మౌలికవసతులు త్వరగా పూర్తి చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో మీ సమస్యలు అన్ని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి,వల్లందాసు పరమేశ్ పాల్గొన్నారు.



పిట్టలగూడెంలో సీపీఐ(ఎం) జెండావిష్కరణ

నవతెలంగాణ-మోటకొండూరు

చౌటుప్పల్ జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం పిట్టలగూడెంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, కె.గోపాల్, వి.మహేందర్, కె.యాకయ్య,శంకర్, గణేష్, గోవింద్, టి.శ్రీను,టి.మల్లేశ్, రామోజీ, కలమ్మ సూర్య పెంటమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాల తనిఖీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిరహించనున్న నేపథ్యంలో మండలకేంద్రంలో, మండలంలోని కొలనుపాక గ్రామంలో, టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ ముషరాఫ్ అలీ, అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని అధికారి సాహితి, ముమ్మరంగా తనిఖీలు చేశారు విద్యార్థులను వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ పాటించడం, ఇతర అంశాల గురించి మాట్లాడారు.ఆలయ ఎస్సీ బాలికల ఎక్సైజ్ సీఐ దీపిక సందర్శించారు విద్యార్థులతో మాట్లాడారు. సహపక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ బాలికల హాస్టల్ అధికారిని శ్యామల, ఆనంద్, ఎంజె పి గురుకుల ప్రిన్సిపాల్ సురేఖ, ఆర్‌పీఆర్పీ ప్రిన్సిపాల్ వెంకటమ్మ ప్రత్యేక అధికారి గోపాల్, ఉదయశ్రీ, మైనార్టీ గురుకులం అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ ఎస్ జే మధుసూదన్, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో కొత్త మెనూ చార్టును ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడ్డగూడూరు

అడ్డగూడూరు మండలం కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వసతిగృహాలు, గురుకులాలలో మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా పాఠశాలలో కొత్త మెనూ చార్టును ఎమ్మెల్యే ముందుల సామేలు ప్రారంభించారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంలో పాల్గొని తదనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంఈఓ, ఎంపీఓ ప్రేమలత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజీనచౌదరి,పీఏసీఎస్ చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లత, లక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయ బృందం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పొలబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈటీకాల చిరంజీవి, మోత్కూరు మార్కెట్ వైస్‌చైర్మెన్ లింగాలనర్సిరెడ్డి, న్నిమ్మనగోటి జోజీ, మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, బాలెంల సైదులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సన్మానం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రానికి శనివారం విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను తొలి మలి విడత తెలంగాణ ఉద్యమకారుడు పుల్లంగారి సిద్దయ్య శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నాణ్యమైన భోజనంతో పాటు ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం అత్యంత కృషి చేస్తుందని కలెక్టర్ హనుమం తరావు అన్నారు.శనివారం మండలంలోని సర్వేలు గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీల లోగోను ఆవిష్కరించారు.పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలను పెంచిందన్నారు.ప్రభుత్వం పెంచిన మెస్‌చార్జీలను ఉపయోగించుకుని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించిందన్నారు. సర్వేలు గురుకుల పాఠశాలలో చదివిన ఎంతోమంది పూర్వ విద్యార్థులు ఐఏఎస్,ఐపీఎస్,డాక్టర్లు,ఇంజనీర్లు వంటి ఉన్నత స్థానాలను చేరుకున్నారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు అత్యున్నత స్థానాకు చేరుకోవాలన్నారు. అనంతరం సర్వేల గురుకుల జూనియర్ కళాశాలను సందర్శించారు.విద్యార్థులతో మాట్లాడి కళాశాల వసతులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి జైపాల్‌రెడ్డి,తహసీల్దార్ ఎం.కృష్ణ,ఎంపీడీవో నర్సింహారావు,ఎంఈఓ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ వెంకటేష్,సతీష్ ఉన్నారు.



పుట్టపాక వస్త్రాలను కొనుగోలు చేసిన హ్యాండ్లూమ్ కమిషనర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పంజాగుట్ట లోని శ్రీ సత్య సాయి నిగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ వారు నిర్వహిస్తున్న ఎక్స్పోలో పుట్టపాక చేనేత వస్త్రాలలో సిల్క్,కాటన్ చీరలు,సిల్క్ చీరలు, సిల్క్ కాటన్ ఫ్యాబ్రిక్,సిల్క్ దుపట్టా, తేలియా చీరలు,దుపట్టాలు ఇక్కత్,డబల్ ఇక్కత్ వస్త్రా ప్రదర్శనలో రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ చేనేత వస్త్రాలను ఆదరించాలనే ఉద్దేశంతో స్వయంగా స్టాల్ వద్దకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు.ఈ ఎక్స్పోస్టాల్స్‌లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్, పోచంపల్లి హ్యాండ్లూమ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రాపోలు బాలసుబ్రమణ్యం చేనేత వస్త్రాలు అమ్మకాలు నిర్వహిస్తున్నారు.



లోక్ అదాలత్‌లో 1319 కేసులు పరిష్కారం

నవతెలంగాణ-చౌటుప్పల్


చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 1319 కేసులు పరిష్కారమ య్యాయని చౌటుప్పల్ జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి మహతి వైష్ణవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో కేసులు పరిష్కారమయ్యేందుకు సహకరించిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. 1319 కేసుల పరిష్కారంతో జిల్లాలోనే చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, కోర్టు సూపరింటెండెంట్ నరేశ్, పర్సనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాజా నిజాముద్దీన్, ఏజీపీ మక్తాల నర్సింహాగౌడ్, న్యాయవాదులు అల్లి స్వాతి, గంగదేవి రవీందర్, చామట్ల జంగయ్య, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, దేశబోయిన శ్రీశైలం, పోలీసులు పాల్గొన్నారు.



బీసీ నాయకుడుబీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

బీసీ బడుగు, బలహీన వర్గాల నాయకుడిగా ఆలేరు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు బీసీ కోటాలో మంత్రి పదవి ఇవ్వాలని జిల్లా కార్యదర్శి బోయిని సరిత కోరారు. శనివారం. మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతూ ప్రజలలో మమేకమై బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిత్యాసర వస్తువులు, బియ్యం, కూరగాయలు పంపిణీ చేయడమే కాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులు సమస్యలు ఉన్నవారిని బీర్లా ఫౌండేషన్ ద్వారా అంబులెన్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులకు తరలించడంతో పాటు ఆర్థికంగా సహాయం చేస్తూఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు.ఎన్నికల్లో గెలిచిన నాటనుండి విశ్రమించకుండా ఆలేరు అభివృద్ధి కొరకు నిరంతరం రాత్రి, పగలు అనే తేడా లేకుండా అన్ని గ్రామాలు చెరువులు కుంటలు తిరుగుతూ వాటిని నీటితో నింపుతున్నా రన్నారు.కొన్నిచోట్లసొంత డబ్బులు వెచ్చించి కాలువల ద్వారా చెరువులు, కుంటలను నీటితో నింపడం వల్ల ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సస్యశ్యామల మవుతున్నాయని తెలిపారు.



మెస్ ,కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభించిన మండల స్పెషల్ ఆఫీసర్

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలం మాదాపూర్ గ్రామంలోని ఎస్టీ వసతి గృహంలో డైట్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహం పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థులకు 40శాతం డైట్, 200శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచిందని కామన్ డైట్ మెనూ శనివారం ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, హాస్టల్ వార్డెన్ స్వరాజ్యం, హాస్టల్ విద్యార్థులు, పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | డిసెంబర్ 15, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేను కలిసిన నరేశ్

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని తిరుమల రాయిని గూడెం గ్రామానికి చెందిన పోల్ దాస్ నరేష్, ఇటీవల తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ గారిని హైదరాబాద్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే అతన్ని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పడాల రమేష్,గంధసిరి హరి నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి కృష్ణ పెండల వినేయ్ తదితరులు పాల్గొన్నారు.



మెరిట్ ఉన్నవారినే కేర్ టేకర్‌గా నియమించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో కేర్ టేకర్ ఉద్యోగం నియామకంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి మెరిట్ లిస్ట్‌లో ఉన్న వారికి ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మెరిట్ సాధించిన మహిళ బర్ల స్వాతి కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.స్థానిక ఎంఈఓ రాజకీయ ఒత్తిళ్లకు లోనై అర్హత సాధించని మరో మహిళను నియమించారని ఆరోపించింది. ఎంఈఓపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ శ్రీనివాస్, కేజీబీవీ ఎస్ఓ శివరంజనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రధాన పట్టణాలకు రాకుండానే ..

బైపాస్ మీదుగా వెళ్తున్న లగ్జరీ,సూపర్ లగ్జరీ, ఆర్టీసీ బస్సులు

- కాలం చెల్లిన బస్సులలోనే ప్రయాణం
- సకాలంలో బస్సులు రాక ప్రయాణికుల ఇక్కట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్-వరంగల్ ప్రధాన నగరాలకు సమదూరంలో ఉండే ఆలేరు పట్టణంలోకి ప్రయాణికులకు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులు రాకపోవడంతో గంటల తరబడి ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గంటలో ఒకటో, రెండో బస్సులొస్తే మహిళా ప్రయాణికులతో కిక్కిరిసిపోతుంది. పురుష ప్రయాణికుల పరిస్థితి అధ్వానంగా తయారైంది.ఇక పల్లెవెలుగు బస్సులు ఎప్పుడో అరకొరగా వస్తున్నాయి. హనుమకొండ , వరంగల్ ,జనగామ, మహబూబాబాద్, తొర్రూరు, పరకాల ,భూపాలపల్లి , సిద్దిపేట, యాదగిరిగుట్ట, హైదరాబాద్, కూకట్‌పల్లితో పాటు మరో రెండు డిపోలకు చెందిన టీఎస్‌ఆర్టీసీ బస్సులు దాదాపు వెయ్యి బస్సుల వరకు ఆలేరు మీదుగా హైదరాబాద్- వరంగల్ వైపుగా ప్రయాణికులను తమతమ గమ్యస్థానాలను చేర్చుతుంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రకటించడంతో మహిళ ప్రయాణికుల సంఖ్య అమాంతం పెరిగిపోయింది.30 నుండి 90 శాతానికి పెరిగిపోయింది. దీంతో ఆయా డిపోలో చెందిన అధికారులు ఉన్న బస్సులతోనే ప్రయాణికుల



(ఫైల్)

సేవలందిస్తుండడంతో బస్సుల కొరత తీవ్రతరమైంది. సాయంత్రం అయిందంటే చాలు హైదరాబాద్ వరంగల్ మధ్యలో అసలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలంటేనే గగనంగా మారింది. దీంతో ప్రయాణికులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. గంటలకు బస్టాండ్లలో వేచి ఉండా ల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని బస్సులు నడుస్తున్నప్పటికి నాన్‌స్టాప్ బస్సులు లగ్జరీ,సూపర్‌లగ్జరీ, హైటెక్‌బస్సులు, ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్‌బోర్డులు పెడుతూ హైదరాబాదు నుండి నేరుగా వరంగల్ వైపు వరంగల్ నుండి నేరుగా హైదరాబాదుకు ప్రయాణికులను చేరవేస్తున్నాయి. ప్రధాన పట్టణాలు భువనగిరి, ఆలేరు, జనగామ స్టాప్ లేకుండా బైపాస్ రోడ్డు మీదుగానే తిరుగుతున్నాయి. దీంతో పేద,మధ్యతరగతి ప్రయాణికులకు తప్పనిసరి పరిస్థితులలో గమ్యస్థానము చేరాలంటే హైదరాబాద్ నుండి వరంగల్ మధ్య , పరిస్థితులు ,డిమాండ్ బట్టి, 500 రూపాయల నుండి 1000 రూపాయలు వరకు రెట్టింపు డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. రాత్రి 9 గంటలు దాటిందంటే అసలు ఆర్టీసీ బస్సులే రావడం లేదు. ఇలాంటి పరిస్థితులలో సూర్యుడు అస్తమించక ముందే ఇంట్లోకి చేరేలా చూసుకుంటున్నారు. లేదంటే ప్రయాణాలే మానుకుంటున్నారు. బస్సుల కొరత తీర్చాలని కోరుతూ అఖిలపక్ష కమిటీల ఆధ్వర్యంలో వినతులు ఇస్తున్నప్పటికీ, ఆర్టీసీ అధికారులు స్పందిస్తున్న దాఖలాలు లేవు. ఆర్డినరీ బస్సులోనే ఎక్స్‌ప్రెస్‌గా మారుస్తూ వివిధ డిపోలకు చెందిన బస్సులు సరైన ఫిట్‌నెస్ లేకపోవడంతో మొరాయిస్తున్నాయి. చేసేదేమీ లేక డ్రైవర్,కండక్టర్ వేరే బస్సులలో ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు పంపించిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఫిట్‌నెస్ లేని బస్సులలో ప్రయాణించలేక , కొంతమంది రైళ్లను ఆశ్రయిస్తే మరి కొంతమంది ప్రయివేట్ వాహనాలలో తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.గ్రామాలకు ప్రయాణికులను చేరవేసే ఆర్డినరీ బస్సుల కొరత తీవ్ర స్థాయిలో ఉంది.మరికొందరైతే వ్యక్తిగతంగా వాహనాలు కొనుగోలు చేసి తమ అవసరాలు తీర్చుకుంటున్నారు.

వీధి నాటకాల ద్వారానే పాలకుల డొల్లతనం బట్టబయలు

- ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర కార్యదర్శి పిఎ దేవి

నవతెలంగాణ-చౌటుప్పల్

వీధి నాటకాల ద్వారానే పాలకుల డొల్లతనం బట్టబయలుతుందని ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర కార్యదర్శి పిఎ దేవి అన్నారు.ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన షాట్‌లో ఆమె మాట్లాడారు.ప్రజానాట్య మండలి నిర్వహించే వీధి నాటకాల ద్వారానే పాలకుల డొల్లతనం బట్టబయలు అవుతుందన్నారు.రాష్ట్రంలో గతంలో పరిపాలించిన పాలకులు, నేడు పరిపాలిస్తున్న పాలకులు అభివృద్ధి మాట మర్చిపోయి అసెంబ్లీ సాక్షిగా తిట్టుకోవడానికే సరిపోతుందన్నారు.కార్పొరేట్ శక్తులు కళలపై ప్రభావం చూపే విధంగా కార్పొరేట్ స్థాయిలో సంస్కృతిని, సాంప్రదాయాన్ని దెబ్బ తీసే విధంగా సినిమాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలక ప్రభుత్వాలు ఇలాంటి అశ్లీల వినోదాన్ని ఇచ్చే సినిమాలను రద్దు చేయకుండా పరిమిషన్లు ఇచ్చి ప్రజలను యువతను నాశనం చేస్తున్నారని విమర్శించారు.ప్రజలు చైతన్యవంతమై ప్రజాకళలను ప్రోత్సహించాలని, వీధి నాటకాలను బలపరిచే విధంగా కలలను ఆదరించాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, కాకం ఆంజనేయులు, ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అవ్వారు గోవర్ధన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటెపాకశివ, ఈర్లపల్లి ముత్యాలు,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ ,మద్దూరి ఐలయ్య, దేశపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట పీవీటీ మార్కెట్ 21వ వార్షికోత్సవ సంబురాలు

- మర్చంట్ కమిటీ చైర్మెన్ కైరంకొండ ధనుంజయ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కొత్తపేట పీవీటీ మార్కెట్ 21వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం పీవీటీ మర్చంట్ కమిటీ చైర్మెన్ కైరంకొండ ధనుంజయ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఘనంగా సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీటీ మార్కెట్ 20 ఏండ్లుగా కస్టమర్లు,వ్యాపారస్తులు పీవీటీ మార్కెట్ పట్ల అభిమానం చూపిస్తూ మా దగ్గర ఎంతో నమ్మకంతో షాపింగ్ నిర్వహిస్తున్న కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీధర్ ప్రధాన కార్యదర్శి భువనగిరి శ్రీనివాసులు సహాయ కార్యదర్శి తడక కృష్ణ కోశాధికారి చెరుకు బిక్షపతి డైరెక్టర్లు ప్రసాద్‌కుమార్,



సురేష్, రెడ్డయ్య, పోచయ్య, రాజేంద్రప్రసాద్, రాజు, ఫౌండర్ కమిటీ చైర్మెన్ చిలువేరు చంద్రయ్య, భారత పురుషోత్తం, బడుగు దానయ్య, మిర్యాల సోమయ్య,రచ్చ కృష్ణమూర్తి, కైరంకొండ సత్యనారాయణ,జిల్లా లక్ష్మీనారాయణ, బడుగు పెంటయ్య, ఈడెం శ్రీనివాస్,మేనేజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-చండూరు

ఇందిరమ్మ ఇండ్ల సర్వే రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించి నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వస్తాయని ఎంతోమంది నిరుపేదలు ఎదురుచూస్తున్నారన్నారు. ఇండ్లు ఇస్తామని మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇంటి వద్దనే ఉండి అధికారులు ఎప్పుడు వస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. సర్వేకు అధికారులు వచ్చినప్పటికీ నెట్ వర్క్ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన్ కార్డు లేని వారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డు ఆధారం చేసి లబ్దిదారుడుగా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, నాయకులు ఈరటి వెంకటయ్య, స్వామి, అంజయ్య, గుయ్యని పండు, లక్ష్మమ్మ, నరసింహ, యాదయ్య పాల్గొన్నారు.





ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ హెచ్చరించారు. శనివారం మండలంలోని ఎరువుల దుకాణాలను, పట్టణంలోని శ్రీ మల్లికార్జున ఆగ్రో కెమికల్స్. నల్లగొండ ఆగ్రోస్ లిమిటెడ్ మిర్యాలగూడ రైతు మిత్ర ఫర్టిలైజర్ పెస్టిసిడ్స్ అండ్ సీడ్స్ మిర్యాలగూడ. షాపులలో తనిఖీలు నిర్వహించారు. నమూనాలను తీసుకొని పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణదారులు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా ఒకవేళ అమ్మినట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మునుగోడు సహాయ వ్యవసాయ అధికారి వేణుగోపాల్, కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి డి సైదా ఏఈఓ షఫీ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-చిట్యాల

యూనిఫామ్. డైట్ ప్రోగ్రాం లో భాగంగా శనివారం మండలంలోని ఊరుమడ్ల పెద్ద కపర్తి గ్రామాలలో గల హాస్టల్ లను ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి. ఎం.ఈ.ఓ .సైదా నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. హాస్టల్ వద్ద నీరు నిలవకుండా రోడ్డు సదుపాయం కల్పించాలని విద్యార్థులు ఎంఈఓ. ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల, తల్లిదండ్రులు, అధికారులు ,పాల్గొన్నారు.



రావిరాల కౌసల్య చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిరాల దయాకర్ మాతృమూర్తి రావిరాల కౌసల్య దశదినకర్మ శనివారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కాసనగోడు గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీరవోలు ఉపేందర్ రెడ్డి, పెండెం విజయ్, బిక్షం, రాపోలు శివయ్య, రమణయ్య పాల్గొన్నారు.



విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన డైట్‌చార్జీల పెంపు కార్యక్రమాన్ని గ్రేహౌండ్స్ అస్టాల్ కమాండ్ ఎన్.శుభంప్రకాశ్ ఐపీఎస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థినులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో కలిసి హాస్టల్‌లో భోజనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి శారీరక, మానసిక దృఢత్వం అవసరమన్నారు. మన పిల్లలను మనం ఇంట్లో ఎలా చూసుకుంటామో హాస్టల్‌లో ఉండే పిల్లలను సిబ్బంది అలాగే చూసుకోవాలని సూచించారు.ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థినులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఈ ప్రాంతానికి, దేశానికి మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, ప్రిన్సిపాల్ సరోజిని, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, చింతల సాయిలు, కరీమ్, వాంకుడోతు బుజ్జి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



అనాథపిల్లలకు అండగా ఎమ్మెల్సీ మల్లన్న



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రేణికుంట గ్రామంలో 13 రోజుల కింద మరణించిన పేద కుటుంబానికి చెందిన బర్ల బాలనర్సయ్య కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పరామర్శించారు రోడ్డు ప్రమాదంలో బాల నరసయ్య గాయపడి మృతి చెందగా,15 నెలల కింద బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది. బాలనర్సయ్య మృతితో పిల్లలు అనాధలుగా మారారు. బాలనర్సయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు నికిషా కొడుకు సాత్విక్ లు తల్లిదండ్రులను కోల్పోయారు. అనాధలుగా మిగిలారు. తల్లి తండ్రి ఇద్దరు లేరు వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయోభారంతో ఇబ్బందిపడుతుంది. ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఆ ఇద్దరు పిల్లలు ఆమెను చూసుకునే దుస్థితి ఆ పిల్లలది వారిని చూసి చలించిన తీన్మార్ మల్లన్న గారు తక్షణసాయంగా 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుల నగేష్ కుమార్, సేవాదళ్ యాదాద్రి బ్లాక్ అధ్యక్షులు రంగా ఆంజనేయులు గౌడ్, మండల నాయకులు సదానందం, రావుల హరిబాబు, బొడ్డుల స్వామి, పోసుగొండ మధు, రంగ రాములు, పోసుగొండ ఉపేందర్, దయ్యాల వెంకటేశం, బండి శ్రీశైలం, రంగళ్ళ మాతయ్య, సంఘీ యాదగిరి, కొంగరి శ్రీహరి, ఇతర గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేషనల్ లోక్ అదాలత్‌లో 320 కేసుల పరిష్కారం

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక సీనియర్ సివిల్ జడ్జికోర్టు ఆవరణలో శనివారం నేషనల్ లోక్ అదాలత్‌ను మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం .ఉషశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.శిరీష 320 క్రిమినల్ సివిల్ కేసులను పరిష్కరించారు.ఈ సందర్భంగా వచ్చిన క్లయింట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి.మజీద్, సీనియర్ న్యాయవాదులు జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతుగౌడ్, లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, బర్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య రమేష్, సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సై పి.మల్లయ్య, కోర్టు సూపరింటెండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, తదితరులు పాల్గొన్నారు.



విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

- జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వం వాసతి గృహ విద్యార్థులకు ఫుడ్,మెనూ పెంచిన సందర్భంగా మండల కేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి మాట్లాడారు.ఇప్పటికే ఎంఎల్ఏ జయవీర్ సొంత ఖర్చులతో సాగర్ నియోజకవర్గంలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో ఉంటున్న 7300 మంది విద్యార్థులకు 80 లక్షల రూపాయల వ్యయంతో దుప్పట్లు పంపిణీ చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సంకల్పంతో ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఒకటో తేదీన జీతాలు అందిస్తుంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ గుంటక వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్,నియోజకవర్గం యూత్ నాయకుడు పగడాల నాగరాజు, మాజీ మండల యూత్ అధ్యక్షులు కిలారీ మురళీ కృష్ణ,నాగేశ్వరావు,ప్రిన్సిపాల్ మంగ్త, భూక్యాభోదన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉన్నతమైన విద్యకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నాగర్జునసాగర్

విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో నాణ్యమైన ఉన్నతమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ అన్నారు. నాగార్జునసాగర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల ,కళాశాల లో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన నూతన డైట్ మెనూను శనివారం పెద్దవూర ఎంఈఓ తరి రాముతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత తదితరులు పాల్గొన్నారు.పైలాన్ కాలనీలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ హాస్టల్ వార్డెన్ జానీ పాషాతో కలిసి నూతన డైట్ మెనూను ప్రారంభించారు.

సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని వివిధ వసతి గృహాల్లో డైట్‌మెనూను అధికారులు శనివారం ప్రారంభించారు. స్థానిక బాలికల వసతి గృహంలో స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, బీసీ బాలుర వసతి గృహంలో కమిషనర్ మున్వర్ ఆలీ, ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎండిఓ రామ్ రెడ్డి , మండలంలోని బోడంగిపర్తి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావ్ పూలే బాలుర గురుకుల పాఠశాలలో మునుగోడు మండల వ్యవసాయ అధికారి పద్మజ ,గట్టుప్పల ఎస్టీ వసతి గృహంలో గట్టుపల్ తహసిల్దార్ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ మాట్లాడుతూ చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు భారతమ్మ, లింగయ్య,శ్రీనివాస్, వీరాంజనేయులు ,ప్రిన్సిపల్ రామకృష్ణ, మంచి కంటి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మంచి కంటి వెంకటరమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భావి పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నేటి విద్యార్థులను రేపటి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దటమే ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. అనంతరం డైట్, కాస్మోటిక్ మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి వసతులను విస్మరించిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలను పెంచలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 30 ఎకరాలలో 250 కోట్ల వరకు ఖర్చు చేసి అన్ని గురుకులాలు ఒకే చోట నిర్మాణం చేపట్టబోతున్నామని పేర్కొన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నిరవధిక సమ్మెకు మద్దతు

నవతెలంగాణ-నకిరేకల్

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె శనివారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా కమిటీకి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి దైద రవీందర్ పరామర్శ

నవతెలంగాణ-కేతెపల్లి

కేతపల్లి మండలంలోని కాసనగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ రావిరాల దయాకర్ తల్లి రావిరాల కౌసల్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆమె కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కాసనగోడు గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిరోల్లు ఉపేందర్ రెడ్డి పెడేం విజయ్ బిక్షం రాపోలు శివయ్య రమణయ్య పాల్గొన్నారు.

హస్తకళా,చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

జిల్లా కేంద్రంలో శివాజీ నగర్ లో తిరుపతి తిరుమల దేవస్థానం లో ఏర్పాటు చేసిన హస్తకళ చేనేత వస్త్ర ప్రదర్శన శనివారం మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ సొసైటీ అధ్యక్షులు శనిగరం కిషోర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-దామరచర్ల

తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిజమైన నిరుపేదలను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని దామరచర్ల సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం. వినోద్ నాయక్ కోరారు. దామరచర్లలో శని వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు చెప్పారు. ప్రజలు ప్రభుత్వం ఇండ్లు ఇస్తామని మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇండ్ల దగ్గరే ఉండి అధికారులు ఎప్పుడు వస్తారు అని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నాయక్ ,కోటిరెడ్డి, దయానంద్ , కాజా మొహిద్దిన్ ,సుభాని ,వెంకట్ రెడ్డి చంద్రకళ , తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు

నాంపల్లి : తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకుల హాస్టల్స్ విద్యార్థుల డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడం జరిగిందని నాంపల్లి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ భవాని సాగర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్వైజర్ అంజలి, అంగన్వాడి సూపర్వైజర్, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, కొండల్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | డిసెంబర్ 15, 2024 | www.navatelangana.com

పది నెలల మెస్ బకాయిలు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ -క్లాక్ టవర్

పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టల్లో గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోమెస్ చార్జీలు పెంచామని సంబరాలు జరపుకోవడంకాదు.. పది నెలల పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో మీరు తిన్న భోజనం కూడా వసతి గృహ అధికారులు అప్పులు తీసుకొచ్చి పెట్టినదే అన్న సంగతి మర్చిపోకుండా గుర్తుంచుకొని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి గత మార్చి నుండి ప్రస్తుత డిసెంబర్ వరకు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల కాకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు కడుపునిండా భోజనం ఏ విధంగా చేస్తారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్స్‌కు, గురుకులాలకు తక్షణమే సొంత భవనాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి సంక్షేమ హాస్టళ్లు, వసతి గృహాలను, గురుకుల పాఠశాలను ,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన భోజనం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాలలో గొల్ల కురుమలకు ప్రాముఖ్యత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ప్రభుత్వ పథకాలలో గొల్ల కురుమలకు తగిన ప్రాముఖ్యత కల్పించాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు కవిడే మహేందర్ అన్నారు. కోకాపేట్, హైదరాబాద్ శనివారం, దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ భాగస్వామ్యంలో గొల్ల కురుమలకు అవకాశాలు కల్పించి, సంక్షేమ పథకాలలో గొల్ల కురుమలకు ప్రాముఖ్యత కల్పించాలని కోరారు. గ్రామీణ స్థాయిలో గొల్ల కురుమల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా ప్రభుత్వం పని చేయాలని కోరారు.

ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దుచేసేంతవరకూ ఉద్యమం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ -మోతే

ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేసేంతవరకూ ఉద్యమాన్ని నడుపుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ



సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సూర్యాపేట జిల్లా మోతే మండలం రావిపహాడ్ వద్ద నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ నిర్మించొద్దని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్ర శనివారం రెండో రోజు బురకచర్ల, అప్పన్నగూడెం, గోల్ తండా ,మేకలపాటి తండా గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడుతూకంపెనీ పనులు పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలైన ఆత్మకూరు ఎస్ మండలం కోటపాడు శెట్టి గూడెం, మోతే మండలం సర్వారం కూడలి ,అప్పన్నగూడెం బురకచర్ల, గోల్ తండా ,మేకలపాటి తండా ,సిరికొండ గ్రామాలతో పాటు చుట్టుపక్క ఉన్న అనేక గ్రామాల్లో నివాసముంటున్న ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. ఈ కాలుష్యం వల్ల ప్రజలకు శ్వాసకోశ , చర్మవ్యాధులు, గుండె ,మెదడు, కిడ్నీ లివర్ వ్యాధులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో దీని ప్రభావం 20 కిలోమీటర్ల వరకు ఉండి మనుషుల జీవితాలకు జీవరాశలకు ప్రమాదం పొంచిఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నుండి విడుదలయ్యే వ్యర్థ పదార్థాలు పాలేరు రిజర్వాయర్‌లోకి వదిలితే భూగర్భ జలాలు కలుషితమై జీవరాశులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ విషయమై వెంటనే ప్రభుత్వం కలెక్టర్ జోక్యం చేసుకొని అనుమతులు అన్నిటిని రద్దు చేయాలని లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ పాదయాత్రకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి



రాములు, సర్వారం మాజీ సర్పంచ్ మిక్కిలినే ఇందిరా పురుషోత్తమరావు, బీఆర్ఎస్ నాయకులు వల్స మల్సూరు ,ఎం.శ్రీనివాస్, ఉప్పుల మధు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బాణాల వెంకటరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కే సత్యనారాయణ, కాంపాటి శ్రీనివాస్, కిన్నెర పోతయ్య ,జంపాల స్వరాజ్యం ,గుగులోతు కష్ణ, కొండ భాస్కర్ ,వాడగండ్ల సామ్రాజ్యం ,జెర్రిపోతుల లక్ష్మమ్మ ,సాలమ్మ, కొండ వెంకన్న, రామ్మూర్తి పాల్గొన్నారు.

నేడు గ్రూప్-2 పరీక్షలు

- ఏర్పాటు పరిశీలించిన కలెక్టర్
- ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు

నవతెలంగాణ-భువనగిరి

నేడు, రేపు గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు.ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.జిల్లా వ్యాప్తంగా 14 పరీక్షా కేంద్రాలలో 6078 మంది హాజరు కానున్నారు.ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు.783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. రెండు రోజులు రెండు పూటల ఈ పరీక్షలు నిర్వహించనున్నారు.పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



గ్రూపు-2 పరీక్షల కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 14పరీక్ష కేంద్రాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15,16వ తేదీల్లో జరుగనున్న గ్రూపు-2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌక ర్యాలు కలుగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి పర్యవేక్షించాలన్నారు.అభ్యర్థులు పరీక్ష సమయానికి గంటముందే చేరుకోవాలన్నారు. పరీక్షలు ప్రశాం తంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయల న్నారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

- ఎస్ఎస్ఆర్ ప్రసాద్

నవ తెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని మున్సిపల్ ఉద్యోగి ఎస్ఎస్ఆర్ ప్రసాద్ అన్నారు.శనివారం స్థానిక శబరినగర్ లోని శ్రీధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో మాలాధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తల్లిదండ్రులు సోమగాని రమణయ్య-కమలమ్మల జ్ఞాపకార్థం అన్నదాన సేవా కమిటీకి ఆర్థికసాయం చేయడం జరిగిందని తెలిపారు.కుటుంబ సభ్యులతో కలిసి గణపతి, సుబ్రమణ్యస్వామి, హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి మహానైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్-ఎస్ఆర్ ప్రసాద్ ను పూలమాలతతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి నిర్వహకులు ఎర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, తోట నరసయ్య అంతటి విజయ్, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, మేరెడ్డి ప్రకాష్, మైలారిశెట్టి కృష్ణ, చెంచల లక్ష్మణ్, గుగులోతు వీరన్న నాయక్ ,కందికట్ల రమేష్, రత్నజ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలోని పేద విద్యార్థులకు మెరుగైన విద్యనుఅందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భోజన మెనూనుఆయన శనివారం పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠాలలో ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం డైట్‌చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200శాతం పెంచి వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనేమంచిగా చదువుతారనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచార్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్స్ విషయంలో ఎలాంటి అవసరాలు ఉన్నా తనను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలునాయక్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- కేతపల్లి



రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ రంగ పాఠశాలల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. డైట్ ,కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో శనివారం మండలంలోని మూసీ మహత్మ జ్యోతిరావ్ పూలే బాలుర గురుకుల పాఠశాలను డైట్ మెనూ ను ప్రారంభించారు .అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, టాయిలెట్స్ పరిశీలించారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజేంద్రప్రసాద్ నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల. పాఠశాల ప్రిన్సిపాల్ జి ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ ఎంపిటిసి సభ్యులు బొజ్జ సుందర్ గుత్తా మాధవరెడ్డి ,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంచిన డైట్ చార్జీలతో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం

- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి.



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలతో రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించవచ్చని ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపం లోని జీవీ గూడెం వద్ద ఉన్న బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు ,కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భవేశ్ మిశ్రా మాట్లాడుతూ గడచిన 8 సంవత్సరాలుగా డైట్ చార్జీలు పెంచకపోవడం, అలాగే కాస్మోటిక్ చార్జీలు 16 సంవత్సరాల నుండి పెంచకపోవడం అలాగే నిత్యావసర సరుకుల ధరలు పెరగడం వల్ల ప్రభుత్వం ఇస్తున్న డైట్ చార్జీలు సరిపోక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని, నవంబర్ నుండి ఆ సమస్య తీరిపోతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలల్లో డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, అదేవిధంగా కాస్మిటిక్ చార్జీలను సైతం 200 శాతం పెంచినట్లు తెలిపారు. వీటితో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సంపాదనను కాపాడుకోవడమే ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ సంపదను కాపాడుకోవడమే ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యమని గాదె ఇన్నయ్య, పాశం యాదగిరి అన్నారు. శనివారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ భువనగిరి జిల్లా కేంద్రంలో బెల్లి లలిత హాల్ (పెన్షనర్ భవన్‌లో జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ అధ్యక్షతన జిల్లా ద్వితీయ మహాసభలను నిర్వహించగా వారు ముఖ్యఅతిథులుగా హాజరై, మాట్లాడారు. ప్రజాస్వామిక తెలంగాణ అంటే తెలంగాణ ప్రజల సంపద అయినా ప్రకృతి వనరులను కాపాడుకోవడం అని తెలంగాణలో విద్యా, వైద్యం ప్రజలందరికీ దక్కాలని, ఆ దిశగా ఉద్యమించి పనిచేయాలన్నారు. అదే సమయంలో పారిశ్రామిక పెట్టుబడి దోపిడీ విదానాలు కారణంగా అడవులు సహజవనరుల ధ్వంసం అవుతున్న వేల మానవ మనుగడకు ముప్పుగా పరిణమించిన క్రమంలో రాష్ట్రం వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఈ సమస్య పై పోరాడవలసిన పిలుపునిచ్చారు. రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాట్లాడారు. మూసీ కాలుష్యాన్ని సమస్యను పరిష్కారించి రైతులకు సాగునీరు అందించాలని జిల్లా మహాసభ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మైలారం సత్యం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ బట్టు రామచంద్రయ్య, సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి, టీపీఎఫ్ జిల్లా కో కన్వీనర్ కావాలి యాదయ్య, పాకాల వెంకన్న, రాంబాబు, సుధాకర్‌రెడ్డి, రాసాల బాలస్వామి, రాసాల నర్సింహులు పాల్గొన్నారు.



వసతి గృహాల్లో మెనూను ప్రారంభించిన తహసీల్దార్, ఎంపీడీఓ

నవతెలంగాణ-రామన్నపేట

వసతి గృహాల్లో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పోషకాలతో పాటు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత మెనూ స్థానంలో నూతన మెనూ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశంతో శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికలవసతి గృహంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎస్సీ బాలురవసతి గృహంలో ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్, బాలికల వసతిగృహంలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, జనం పల్లి గ్రామంలోని గురుకుల పాఠశాలలో డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ నూతన మెనూ లను అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో ఏఎస్‌డబ్ల్యూ తారాబాయి, తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్, ఎక్సైజ్ సీఐ బాలాజీనాయక్ విద్యార్థులకు షట్టర్లను పంపిణీ చేశారు. జనంపల్లి గురుకుల పాఠశాలలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హేమలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యార్థులు, తల్లిదండ్రుల సదస్సులో గురుకుల పాఠశాల విద్యార్థులు మెనూ చార్జీలు 40శాతం, కాస్మెటిక్స్ చార్జెస్ 200శాతం ప్రభుత్వం పెంచడంతో తమ ఆనందం వ్యక్తం చేశారు. మరికొందరు విద్యార్థులు కోతులతో ఇబ్బంది పడుతున్నామని, సరిగ్గా తినలేక పోతున్నామని, చదవలేక పోతున్నామని మా ఏకాగ్రత దెబ్బతింటుందని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అరికట్టాలని అక్కడికి వచ్చిన అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకున్నారు. భోజనం చేస్తున్న విద్యార్థులను భోజనం ఎలా ఉందని, రోజు ఇలానే ఉంటుందా అని విలేకర్లు ప్రశ్నించగా ఇలా ఉండేది కాదని, ఈరోజు బాగుందని, ఇక ముందు నుంచి ఇలాగే ఉంటుందని అనుకుంటున్నామని కొందరు విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసతిగ్రహం అధికారి సుధాకర్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ అశ్వినికుమార్, డాక్టర్ శివ, హెల్త్‌నవావ రైజర్ వాణిశ్రీ, అంగన్వాడీలు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మతులు

నవతెలంగాణ-మునగాల

రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.శనివారం మండలంలోని, నర్సింహులగూడెం జగన్నాథ్ పురం వరకు రూ.1.37 కోట్లతో నిర్మాణం చేసే రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి రహదారుల మరమ్మతులు చేపట్టిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నాయకులు బుచ్చి పాపయ్య, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీ

- రూ.24లక్షలు అపహరణ
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రం లోని ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీ జరిగిన ఘటన శుక్రవారం అర్థరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల సెంటర్ లోని నార్కట్ పల్లి అద్దంకి రహదారి పక్కన ఉన్న ఎస్‌బీఐ బ్యాంక్‌కు చెందిన ఏటీఎం లో ప్రవేశించిన దుండగులు ఏటీఎం మిషన్ ను గ్యాస్ కట్టర్ సహాయంతో కట్ చేశారు.



అనంతరం మిషన్‌లో నుంచి సుమారు 24 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాలలో కనిపించకుండా వాటి పై పెప్పర్ స్ప్రే వేశారు. విషయం తెలియడం తో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సంఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఫింగర్ ప్రింట్ ,డాగ్ స్క్వాడ్ బృందాలు కూడా రంగంలోకి దిగాయి. ఏటీఎంను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు ఆధారాలను సేకరించారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు.

మెయిన్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మెయిన్ రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోమెయిన్ రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు ఆలస్యం జరగకుండా త్వరగాపనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్, డాక్టర్ లక్ష్మీ నరసింహ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతి గృహాలను పరిశీలించిన బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు సదు పాయాలను తెలుసుకునేందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బాలికల హాస్టల్‌ను బీసీ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి విద్యార్థులకు వైద్యం ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ భోజనం ఎలా ఉందో అడిగారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపును ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు చీర శ్రీశైలం, గుండ్లపల్లి భరత్, కాటబత్తిన ఆంజనేయులు, ముక్కర్ల మల్లేష్, బూడిది భాస్కర్, గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం



నవతెలంగాణ-నకిరేకల్

జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని శనివారం నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారులు ఇరువైపులా గెలిచినట్లు అవుతుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో మొత్తం 980 కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూజర్ల శంభయ్య, న్యాయవాదులు, పోలీస్ , కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కూరెళ్ల కృష్ణ, తండ్రి కూరెళ్ల ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి, సహకారంతో యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, 50 కిలోల బియ్యం బ్యాగులను వారి కుటుంబానికి అందించారు. అనంతరం అదే కాలనీకి చెందిన కూరెళ్ల రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రజిత భర్తకుఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కూరెళ్ల శ్రీరాములు,కాంగ్రెస్ పట్టణ నాయకుడు కారుపోతుల వెంకన్న,12 వార్డ్ అధ్యక్షుడు మెంట నర్సింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, కూరెళ్ల నరేష్, కూరెళ్ల పర్వతాలు కూరెళ్ల రాములు, మెంట యాదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యువజన క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్ర నల్లగొండ సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో వాలీబాల్,కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు మందా సోమరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయుల జిల్లా ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పులానాగయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడలలో వ్యాపారవేత్త వెంకటేష్‌గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు, చింతం విజయ్, భూమేష్, పూలచంద్రకుమార్, శివకుమార్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, యాదగిరిగుట్ట, ఆలేరు మండలాల నుండి సుమారు 150 మంది మంది క్రీడాకారులు పాల్గొనగా, విజేతలైన వారికి 15 తేదీన సాయంకాలం బహుమతులు, సర్టిఫికెట్స్, బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అయ్యప్ప స్వాములకు 20వ రోజు నిత్య అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

దండుమల్కాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం మీసాలరవి,నెల్లికంటి, హరిప్రసాద్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ముదిగొండ మహేష్ నిర్వహించారు. శనివారంతో 20వ రోజు అయ్యప్పస్వామి భక్తులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేప శ్యాంసుందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అంజయ్య,ఆకుల ఉప్పలయ్య గౌడ్ పబ్బు శ్రీనివాస్ గౌడ్,నార్లకొండ ఐలయ్య, చామట్ల పరమేష్,మీసాల గోపాల్,గుర్రం పోచయ్య,ఊదరి లింగస్వామి,ఎల్లంకి రమేష్ చారి,నార్లకొండ శ్రీశైలం, ముదిగొండ వెంకటేష్, నెల్లికంటి సందీప్ పల్లెకాడు దర్శన్, ఆనగళ్ళ సాంజీవ, ఈద్దుల విజయ్,ఊదరి తిరమలేష్, దోనూరి మల్లారెడ్డి,బుర్ర శివ కుమార్,దొడి లింగస్వామి మొగిలి మహేందర్ రెడ్డి,బుర్ర మహేష్ గుర్రం గురువయ్య,పిల్లి లింగస్వామి బ్రహ్మయ్య,సోమరాజు,ప్రకాష్ మహేష్,శ్రీకాంత్,శివ,సాయి,శశి తదితరులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

వసతిగృహాలను సద్వినియోగించుకొని ఉన్నతస్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

పేద, మధ్య తరగతి విద్యార్థుల సంక్షేమ, విద్య అభ్యసించుటకు ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల ద్వారా అనేక వసతులను కల్పిస్తుందని విద్యార్థులు వసతి గృహాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం, ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలికల బాలుర వసతిగృహాల్లో ఏర్పాటు చేసిన నూతన మెనూ పట్టికలను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతిగృహాల్లోని విద్యార్థులకు అందించే మెనూ చార్జీలను ప్రభుత్వం 40శాతం పెంచడం జరిగిందన్నారు.నాణ్యమైన భోజనం, వసతులు అందుతాయని వారన్నారు.ఈ కార్యక్రమంలోఇన్‌చార్జి ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి,డాక్టర్ వంశీకృష్ణ , హెచ్‌డబ్ల్యూఒలు స్వప్న, ప్రసన్న, భిక్షం, సునీల్ ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహాన్ని సందర్శించిన తాహసీల్దార్

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర వసతి గృహాన్ని శనివారం తాసిల్దార్ బక్క శ్రీనివాసులు సందర్శించారు.పరిసరాలను పరిశీలించి వసతి గృహంలో ఉన్న సదుపాయాలను విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని యాజమాన్యానికి సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు.

పేద విద్యార్థుల లక్ష్యసాధన కోసమే మెస్ చార్జీల పెంపు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, పేద విద్యార్థులు లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, నిత్యం ఇలాగే హాస్టల్ నిర్వహణ, మెనూ అమలు చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. శనివారం రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల, కళాశాలలో మెస్ చార్జీల 40శాతం పెంపు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు.అంతకుముందు విద్యార్థులు తీన్మార్ మల్లన్నకు గౌరవ వందనం పలుకుతూ స్వాగతం చెప్పారు. వంటగదిని, డైనింగ్‌హాల్‌ను ఇతర ప్రదేశాలను పరిశీలించిన ఆయన మెనూ ఆవిష్కరించారు. విద్యార్థులతో తల్లిదండ్రులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది, ప్రత్యేక అధికారి జునగల శ్యాం సుందర్, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ నాగవేణి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మలోత్ విఠల్ నాయక్, ఇంజ నరేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, శ్రవణ్ ఇంజ చింటూ తదితరులు పాల్గొన్నారు.

కంపుగొడుతున్న గ్రామాలు

నవతెలంగాణ-రామన్నపేట

సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం కావస్తున్న నేటికీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించ చకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాలలో సమస్యలు కుప్పలు, తెప్పలుగా పేరుకుపోయాయని, కొన్ని వీధులలో మురుగునీరు ప్రవహిస్తూ మురికి కూపాలుగా మారి కంపు కొడుతున్నాయని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ ఆరోపించారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు వార్డుల్లోని అత్త వ్యక్తంగా ఉన్న వీధులను, మోరీలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వీధుల్లో చెత్త, చెదారం పేరుకపోయిందని, మురికి కాలువలో చెత్త పేరుకుపోవడంతో నీరు ప్రవహించే పరిస్థితి లేక కంపు కొడుతున్నాయని, దుర్వాసన భరించలేక ప్రజలు అనేక ఇబ్బందులు గురుగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వీధిదీపాలు వెలిగే పరిస్థితి కనిపించడం లేదని, వీధి దీపాలు నెలల తరబడి వెలగడం లేదన్నారు. మరికొన్ని వాటిల్లోని వీధుల్లో వీధి దీపాలు 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయని, కోర్టు రోడ్డు, పాత సంజీవయ్య నగర్ వీధుల్లో 24 గంటలు వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయన్నారు. కొన్ని వార్డుల్లో మంచినీరు కూడా రావడం లేదని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తమకు ఆదాయం వచ్చే పనులు మాత్రమే చేస్తున్నారని, ఆ పనులకు ఎలాంటి ఆదాయం రాదనే పట్టించు కోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, రచ్చ యాదగిరి, ఏనుతుల రమేష్, కళ్లెం యాదగిరి, కళ్యాణ్, మత్స్యగిరి ఉట్కూరి కృష్ణ, సిహెచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం కొత్తగూడెం గ్రామాలలో ప్రమాదాలకు గురై గాయాల పాలైన, పక్షవాతంతో బాధపడుతున్న పలువురు కాంగ్రెస్ నాయకులను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్థానిక నాయకులతో కలిసి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న బత్తుల వెంకటేష్, బత్తుల శ్రీశైలం, బత్తుల ఉపేంద్రను, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న తూర్పునూరు సంజీవలను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరం ఉన్నవారికి ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, బత్తుల కృష్ణగౌడ్, జిను కల ప్రభాకర్, చిల్లర కైలాసం, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఉప్పు ప్రకాష్, మహమ్మద్ జమీరుద్దీన్, కొమ్ము శేఖర్, తదితరులు ఉన్నారు.

సాంబయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రానికి చెందిన బత్తిని సాంబయ్య అనారోగ్యం తో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి శనివారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని సోదరుడు సతీష్ కు ఐదు వేయిల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.భవిష్యత్తులో ఏ ఇబ్బంది వున్నా ఆదుకుంటామని భరోసా కల్పించారు.వారి వెంట తాజా మాజీ జడ్పీటీసీ పల్లెంల సైదులు,వెంకన్న గౌడ్,అరూరి నరేష్,కంకణాల నాగిరెడ్డి కోటేష్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు గురించి ఉపాధ్యాయులు ఆరా

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలం లో వల్లాల ఆదర్శ పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ,తెలుగు ఉపాధ్యాయులు కుక్కడపు శ్రీనివాసు శనివారం సెలవు రోజు అయినప్పటికీ పదవ తరగతి తల్లిదండ్రుల ఇండ్లను సందర్శించి, విద్యార్థుల చదువు గురించి ఆరా తీశారు. వల్లాల ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న పిల్లల విద్యా ప్రమాణాల మీద తల్లిదండ్రుల తో చర్చించారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థుల తల్లిదండ్రులకి ,ఉపాధ్యాయులకు మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తూ, విద్యార్థుల ప్రగతి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా బాగుంది అని పలువురు తల్లిదండ్రులు ప్రశంసించారు.

శాగం పెద్దిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రానికి చెందిన మాజీ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాగం పెద్దిరెడ్డి మాతృమూర్తి శాగం శాంతమ్మ (90) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి పెద్దిరెడ్డిని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, ,శాగం రాఘవ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ రామేశ్వరి ,చింతల చంద్రారెడ్డి, ,కుందూరు వెంకట్ రెడ్డి, ,వైస్ ప్రసాద్ ,ఉంగరాల శ్రీను ,శాగం నాగిరెడ్డి,నాగెండ్ల బాస్కర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు .

జేకరయ్యకు నివాళులు

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శనివారం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుంచు జేకరయ్య మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి, పార్టీ కండువా కప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ సుంచు జేకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, సొంత నిధులతో రూ.5000 ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు, దుంబాల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసీరుద్దీన్, రేషన్ డీలర్స్ రాష్ట్ర కార్యదర్శి మొగిలిపాక రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, గజం లక్ష్మీ నారాయణ, మాజీ మండల కో ఆప్షన్ ఎండి యాకూబ్, వాకిటి లక్ష్మీ నారాయణ, సింగం ఎల్లయ్య, సుంచు శంకరయ్య, సుంచు వినోద్, సుంచు నర్సయ్య సుంచు సంజీవ, సుంచు యాదగిరి, ఎండి ఉస్మాన్, సుంచు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికారి సమితి రౌండ్‌టేబుల్ సమావేశం

నవతెలంగాణ-ఖానీటపవర్

ఉమ్మడి జిల్లా స్థాయి బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాస్ సురేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎలక్షన్లలో బీసీలు ఐకమత్యంతో ఉండి ఓ బీసీ మేలుకో రాజ్యాన్ని ఏలుకో అనే నినాదాంతో పోరాడాలన్నారు.ఆ సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి అధ్యతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ సమితి నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షులు పున్న పవన్ ,ముంబై నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ గండి వీరేందర్ గౌడ్ , తిప్పర్తి జడ్పీటిసి తండు సైదులు గౌడ్ ,ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పెండెం ధనంజయ , పున్న సత్యం ,మండలి లింగయ్య యాదవ్, గడగోజ్ విజయ చారి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మాలల మహా గర్జన ను జయప్రదం చేయండి

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా గుంటూరు లో ఈ నెల15 న జరిగే మాలల మహా గర్జన సభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన నకిరేకల్ పట్టణంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షులు రొయ్య కిరణ్, నకిరేకల్ నియోజక వర్గ అధ్యక్షులు ముడుసు భిక్షం, డిసిసి క్యాంపెయిన్ కమిటీ జిల్లా కార్యదర్శి బొప్పని యాదగిరి, గండమల్ల లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కో కన్వీనర్ బొప్పని సుభోదయ్, మండల అధ్యక్షులు బొప్పని అశోక్, బొప్పని నగేష్, యాదగిరి పాల్గొన్నారు.